


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

సోమవారం | 3 నవంబర్ 2025


# స్మార్ట్ మాల్స్... ఇస్మార్ట్ మోసాలు..




-డిస్ ప్లేలో ఒక రేటు,,బిల్లింగ్‌లో మరో రేటు,,

-వినియోగదారుల నిర్లక్ష్యాన్ని స్మార్ట్‌గా దోచేస్తున్న వైనం,,

-ప్రశ్నిస్తే డొంక తిరుగుడు సమాధానాలు,,

**స్మార్ట్ మాల్స్ అతి తక్కువ ధర,అన్ని వస్తువులు అక్కడే ఉంటాయి, డిస్కౌంట్‌లు వస్తాయి అని వెళ్తున్న వినియోగదారుల ఆశను,బిల్లింగ్ వేసేటప్పుడు వారి నిర్లక్ష్యాన్ని సొమ్ము చేసుకుంటూ స్మార్ట్ బజార్‌లు స్మార్ట్‌గా మోసాలు చేస్తున్నాయి.ఇటీవల కాలంలో ప్రజల బిజీ జీవితం ఏ వస్తువులు కావాలన్నా ఈ స్మార్ట్ బజార్‌లే కీలకం అవడంతో ప్రజల ఆశలే వ్యాపారుల దోపిడికి శ్రీరామ రక్షగా మారింది.**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** పదినా అక్కడ ఆఫర్లు ఉన్నాయంట, చాలా తక్కువ ధరలు అంట అని తక్కువ ధరకు వస్తువులు దొరుకుతాయి అని వెళ్తున్న ప్రజలకు స్మార్ట్ బజార్లు కుచ్చు టోపీ పెడుతున్నాయి.చాలా స్మార్ట్ బజార్ లలో డిస్ప్లే లో పెట్టే వస్తువు రేట్లకు బిల్డింగ్ లో వేసే రేట్లకు అసలు పొంతనే ఉండదు. ఎందుకంటే ఒక వస్తువుపై ఇంత ఆఫర్ అని డిస్ప్లే లో పెట్టి మరి స్మార్ట్ బజార్లో అమ్ముతుంటారు. అయితే చాలామంది బిల్లింగ్ వేసేటప్పుడు మాత్రం గమనించకపోవడంతో అసలు ఆఫర్ కు బిల్డింగ్ కు సంబంధం లేకపోయినా స్మార్ట్ గా మోసం చేయడంలో స్మార్ట్ బజార్ యజమానులు బాగానే దోచేస్తున్నారు. ఒక వస్తువుపై డిస్ప్లే రాక్ లలో 365 రూపాయలు ఆఫర్ పెట్టి ఆ వస్తువు రేటు 665 రూపాయలని బోర్డు పెట్టడం, రెండు కలిపితే 1030 రూపాయలు రేటు వస్తుంది. అయితే ఆ డిస్ప్లేలో పెట్టిన వస్తువు పై ఎమ్మార్పీ 1099 పెట్టి ఆ రేటుతో 365 రూపాయలు తీసివేసి 730 రూపాయలు బిల్లు వేయడం చూస్తుంటే స్మార్ట్ బజార్లు ఎలా దోచుకుంటున్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరి ఎంతమంది తాము తీసుకున్న వస్తువుకు రాక్ లో పెట్టిన రేటును బిల్డింగ్ లో వస్తున్న రేటు పరిశీలిస్తున్నారో తెలియదు కానీ చాలామంది అయితే కచ్చితంగా మోసపోతున్నారని అర్థమవుతుంది.

### బిజీ సమయాలలో భారీ దోపిడి

పండగ సమయాల్లో లేదా సెలవు దినాలలో జనాలు అధికంగా ఉన్న సమయాలలో ఈ దోపిడి అధికం గా ఉందని పలువురు తెలియజేస్తున్నారు. రద్దీ లేని సమయంలో మాత్రం వినియోగదారులు బిల్లు చెక్ చేస్తారు కాబట్టి ఆ సమయాల్లో మోసాలు తక్కువగా ఉన్నాయని,ఒక వేళ ఎవరైనా కనుక్కొని ప్రశ్నిస్తే వస్తువు పై ఉన్న ఎమ్మార్పీ నీ చూపి ఇష్టం ఉంటే కొనుక్కోండి లేదంటే అక్కడ పడేసి వెళ్ళండి అని బిల్లింగ్ వేసే వారు మాట్లాడడం చూస్తుంటే స్మార్ట్ బజార్ ల మోసం అర్థం అవుతుంది.ఇక నైనా ప్రజలు ప్రతి వస్తువు రేట్లను స్పష్టంగా పరిశీలిస్తే అసలు మోసం బయట పడుతుంది.

# నిరుపేద కుటుంబానికి కొండంత కష్టం

-బాబు దినేష్ రాజు ఆరోగ్య పరిస్థితి కుదుటపడేందుకు ప్రభుత్వ అండ

-పూర్తి చికిత్సకు సహకరిస్తాం ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి ఇన్చార్జ్ రూపానంద రెడ్డి

-బాబు ఆరోగ్య పరిస్థితి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన గుత్తి నరసింహ

**చిట్వేలి, మేజర్ న్యూస్:** ఆ నిరుపేద కుటుంబానికి కొండంత కష్టం వచ్చి పడింది చిట్వేలి మండల పరిధిలోని మైల పల్లె రాచపల్లి, గ్రామ వాస్తవ్యులు ఆయనకు ముగ్గురు సంతానం రెండవ సంతానమైన 12 సంవత్సరాల బాలుడు బాబు దినేష్ రాజు, ఎనలేని కష్టం వచ్చి పడింది. ఈ వయసులోనే అంతటి శోభా అంతటి బాధ భరించాల్సిన ఆ చిన్ని ప్రాణం విలవిల లాడిపోతుంది. బోన్‌మారో, వ్యాధితో చెన్నైలో చికిత్స పొందుతున్నా డు 30 లక్షల రూపాయలు ఖర్చవుతుందని అక్కడి వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాజు కుంట సర్పంచ్ టిడిపి నాయకులు గుత్తి నరసింహ, ఆయన చొరవతో బాబు సమస్యను కుటుంబ నేపథ్యాన్ని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కూడా చైర్మన్ రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జ్ ముక్క రూపానంద రెడ్డి, వారి దృష్టికి





CHIEF MINISTER'S OFFICE
ANDHRA PRADESH
LOC No.95720 : Dated: 13-10-2025

To
The Director,
Apollo Hospital
#320,Padma Complex,Anna
Salai,Nandanam,Chennai,
TAMILNADU.

Sir,

Sub:- CMRF - Sanction of LOC under CMRF to Apollo Hospital towards treatment of the individual-Reg.

Ref:- Letter from Sri Arava Sreedhar, MLA, Kodur (SC), along with its enclosures.

I am to request you to extend necessary treatment to Sri/Smt Gaddam Dinesh, Mylapalli(R), Chitvel, Ysr Kadapa from Chief Minister's Relief Fund for which Government assured an amount upto Rs. 10,00,000 (Ten Lakh Rupees Only)

Necessary action shall be taken for providing treatment to the individual and submit the original bills after completion of the treatment to this office within ninety(90) days after discharge of the patient along with this original letter for reimbursement. After receipt of the original bills, the same will be scrutinized and amount will be released.

Note :- This letter of credit is valid for 30 days from the date of issue.

Yours faithfully,

Assistant Secretary, CMRF

Copy to:
Sri Gaddam Dinesh, Mobile: [illegible]
Sri Arava Sreedhar, MLA, Kodur (SC).

తీసుకువెళ్లారు. ఆ కుటుంబంలో తండ్రి ఆరోగ్యం బాగాలేదు మరో కొడుకు ఇట్టుమధ్య కాలంలోనే ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో ఉన్నాడు కష్టాలంటే ఎలా ఉంటాయో ఆ గ్రామంలో ప్రజలు ఆ కుటుంబాన్ని చూసి సహకారం అందించే వారు ఎదురుచూపు కోసం ఆ కుటుంబం చూస్తున్న బాధను చూసినా గ్రామస్తులు చలించిపోయారు. ఈ విషయాన్ని ఎవరి దృష్టికి తీసుకు వెళితే సహకారం ప్రభుత్వం నుంచి అందుతుందో వారి వద్దకే సమస్యను చేరవేశారు. తెలిసిన వెంటనే ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడుతుందని ధీమా ఇచ్చిన ఎమ్మెల్యే, అరవ శ్రీధర్, ముక్కరూపానంద రెడ్డి, వెంటనే ప్రభుత్వం నుండి

మిగతా 2లో

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ రూరల్ డెవలప్మెంట్ అథారిటీ నిధులు దుర్వినియోగం

- చెరువులో పార్కు నిర్మాణం ఏమిటి అని ప్రజలు ప్రశ్నలు.

- చెరువులో పార్కుకు అనుమతులు ఎలా ఇచ్చారో..

- అధికారులు నిధులు ఎలా మంజూరు చేశారు.

-పార్క్ పేరుతో నలభై లక్షల నిధులు నీటి పాలు.

- సంగం పార్క్ నీటి లోనే ఉంది - జడ్.పి. ఉన్నతాధికారి పర్యవేక్షణ నామమాత్రమే.

**నందలూరు మేజర్ న్యూస్:** శ్యాం ప్రసాద్ ముఖర్జీ రూరల్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో మండలానికి 2 సంవత్సరాల క్రితం చిల్డ్రన్ పార్క్ నిర్మాణానికి రూపాయలు 40 లక్షల మంజూరు చేయడం జరిగింది. అయితే స్థల కేటాయింపు విషయంలో అధికారులు కొంత అత్యుత్సాహం చూపారు అనడంలో సందేహం లేదు. దీర్ఘకాలంగా ఉండేలా నిర్మించాల్సిన పార్కును కన్యక చెరువు లో స్థలం ఏర్పాటు చేయడం

మిగతా 2లో





# నిరుపేద కుటుంబానికి కొండంత కష్టం

**(మొదటి పేజీ తరువాయి)**10 లక్షలు సీఎంఆర్ఎఫ్ నుండి మంజూర అయింది. పూర్తిస్థాయిలో బాబు దినేష్ రాజు ,ఆరోగ్య పరిస్థితి పై 50 నుంచి 60 శాతం వరకు చికిత్స అయిన ఖర్చులు రుణమాఫీ అయ్యేలా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. కష్టాల్లో ఉన్న ఆ కుటుంబం కొండంత ప్రభుత్వ బలం దొరికిందని ఆనందపడ్డారు. అంతేకాకుండా కువైట్ నుండి కూడా ఆ కుటుంబానికి ఫోన్పే ద్వారా సహకారం అందిస్తున్నారు. చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ, తరపున ఆ కుటుంబానికి సహకారంగా సహకారం అందించాలని దాతలను కోరుతున్నారు. ప్రభుత్వ అండ ఆ బాబుకు కొండంత బలమని ఇంతటి సహకారం అందించేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఎం రాచపల్లి ,గ్రామ ప్రజలు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆ కుటుంబం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైల్వేకోడూరు నుండి రేణిగుంట నేషనల్ హైవే రోడ్డు గుంతలు ప్రమాదాలకు నిలయం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు నుండి రేణిగుంట వరకు, నేషనల్ హైవే రోడ్డు చాలా దారుణంగా గుంతల మయం అయిందని, ఆదివారం సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ యూనియన్ నాయకులు ఆ రోడ్డు పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ గుంతల రోడ్డు వల్ల అనేక ప్రమాదాల్లో చాలామంది మృత్యువాత పడుతున్నారని, దీనికి కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. తుఫాను వరదల వల్ల ఇంకా రోడ్డు కోతులు ఎక్కువ ఏర్పడ్డాయి అన్నారు. గత ప్రభుత్వంలో రోడ్లు బాగా లేవని, కూటమి నాయకులు ఆందోళన చేసిన విషయం గుర్తు చేశారు. కోటమీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరైనా, ఎందుకు నేషనల్ హైవే రోడ్డు మనమత్తులు చేయలేదని ప్రశ్నించారు. కడప నుండి, రేణిగుంట వరకు కూడా, ఇదే పరిస్థితి ఉందన్నారు. గతంలో రోడ్డు రవాణా శాఖ మంత్రి, జనార్దన్ రెడ్డి, రాజంపేటలో, మామిడికాయ లోడు 9 మంది మృతి చెందినప్పుడు, సందర్శార్థన వచ్చినప్పుడు, నేను సిఐటియు నాయకులు నిలదీశామని, టెండర్లు పిలిచాం, రోడ్డు వేస్తామని, చెప్పిన, ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవడంలో, హైవేఆర్ అండ్ బి, అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. వాహనదారులు, గుంతల్లో టైర్లు పగిలిపోతున్నాయని, అదుపుతప్పి, యాక్సిడెంట్లు వలన, వాహనాలు డ్యామేజీ, ప్రాణ నష్టం తీవ్రంగా జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం పనులు ప్రారంభించక పోతే, ప్రజలతో ఆందోళనలు రాస్తరోకల ద్వారా నిరసన తెలియజేస్తామని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లారీ, ఓనర్స్, అండ్ డ్రైవర్స్ నాయకులు, సుబ్రహ్మణ్యం రెడ్డి, రమేష్, సూర్య, చంద్రశేఖర్ రాజు, శివశంకర్, టీ మనీ, గంగాధర్ చౌదరి, హరి తదితరులు పాల్గొన్నారు.

# గుండాలకోనకర్కాటేశ్వర స్వామి దివ్య దర్శనం

**-స్వామి నిజరూప దర్శనంలో భక్తులకు దర్శనం శివనామస్మరణతో మారు మ్రోగిన కోన**



**చిట్వేలి మేజర్ న్యూస్ :**చిట్వేలి మండల పరిధిలోని పెద్దూరు గ్రామం నుండి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో జలపాతాల నడుమ కొండ కోనల మధ్య ఓ పే టుకింద ఆదివారం, కర్కాటేశ్వర స్వామి, నిజరూప దర్శనం భక్తులకు లభించింది. ఇటు మధ్య తుఫాను వలన కొండ కోనల నుండి జలపాతాల నుండి ఎక్కువ శాతం నీరు సాగుతుండడంతో గత వారం నుండి గుండాలకోనకు వెళ్లకుండా అధికారులు ఆంక్షలు బిగించారు. వంకల ఉధృత తగ్గడంతో ఆదివారం ,కొందరు భక్తులు గుండాల కోనకు చేరుకొని స్వామి వారి దివ్య దర్శనాన్ని చేసుకున్నారు. కర్కాటేశ్వర రూపంలో దర్శనం ఇచ్చాడని ఆనందంలో భక్తులు పరవశించారు. శివనామ స్మరణతో కోన మారుమ్రోగే లా కొండ కోనల నడుమ చిన్నపేటు కింద స్వామివారి దర్శనం ఇచ్చి మా జన్మ తరించిందని వెళ్లిన భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గుండాలకోనకు ప్రతిరోజు దర్శనానికి భక్తులు వెళుతూ ఉంటారు. సోమవారం, భారీగా గుండాలకోనకు భక్తులు వెళతారని అంచనా పెద్దూరు గ్రామ ప్రజలు ఆలయ నిర్వహకులు భక్తులకు అన్నదానము ,త్రాగునీరు, ఏర్పాటు చేశారు. గుండాలకోన క్షేత్రంలో వెళ్లే భక్తులు విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లు ప్లేట్లు గ్లాసులు పడవేయొద్దని భక్తులను ప్రజలను విజ్ఞప్తి చేశారు.



# విశ్వం సీబీఎస్సీ పాఠశాలలో సీబీపీ శిక్షణ కార్యక్రమం

**- హాజరైన ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు**






కురబలకోట,మేజర్ న్యూస్ : విశ్వం సీబీఎస్సీ పాఠశాలలో శనివారం విద్య గురించి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం అనే అంశంపై సమగ్ర శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇద్దరు ప్రఖ్యాత నిపుణులు పలమనేరు మదర్ థెరిసా స్కూల్ ప్రిన్సిపాల్ బెర్మెన్స్ డేవిడ్,నెల్లూరులోని రెయిన్బో స్కూల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామర్ మంజుల తంగవేల్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వశిష్ట,గోల్డెన్ వ్యాలీ,నవోదయ మరియు రాజు పాఠశాలల నుండి అంకితభావంతో కూడిన ఉపాధ్యాయులను ఒకచోట చేర్చింది.ఇది సహకార అభ్యాస వాతావరణాన్ని పెంపొందించింది.ఆకర్షణీయమైన సెషన్‌లు అనేక రకాల మాడ్యూల్‌లను కవర్ చేశాయి.వీటిలో ముఖ్యంగా విద్యలో నమూనా మార్పు,మూల్యాంకన సంస్కరణలు,యోగ్యత ఆధారిత విద్య,మీ పిల్లల గురించి తెలుసుకోండి,కెరీర్ కౌన్సెలింగ్ మరియు అవకాశాలు,సమ్మిళిత విద్య,కృతజ్ఞత యొక్క ప్రయోజనాలు,బహుళ మేధస్సు వంటి విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని పెంపొందించడానికి అధ్యాపకులకు తాజా జ్ఞానం మరియు నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా శిక్షణ జరిగింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు రిసోర్స్ పర్సన్లు మరియు పాల్గొనేవారికి మేము కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ జె.రోజ్లిన్ ప్రియా కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమ విజయానికి వారి విలువైన సహకారాన్ని అభినందిస్తూ,ప్రముఖులు,పాల్గొన్నవారు.నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మొత్తం బృందాన్ని ప్రశంసిస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

# శ్యాం ప్రసాద్ ముఖర్జీ రూరల్ డెవలప్మెంట్ అథారిటీ నిధులు దుర్వినియోగం

**(మొదటి పేజీ తరువాయి)**జరిగింది. మరి అధికారులు తమ సొంత నిర్ణయమా.. లేక కాంట్రాక్టరు ప్రోద్బలమా..లేక కమిషన్ ల కోసం ముండగు వేశారా అన్న సందేహం లేకపోలేదు. మండల అభివృద్ధి కోసం వచ్చిన నిధులను చెరువు లో నిర్మాణాలు చేయడం ఏమిటి అని స్థానికంగా ఉన్న ప్రజలు అవాక్కైపోతున్నారు. ప్రభుత్వ భూములు ఎక్కడా లెన్నట్లు చెరువు లో పార్కు ఏమిటి అని అంటున్నారు. అధికారులకు పార్కు నిర్మాణ పనులు జరిగేటప్పుడు సంబంధించిన ఇంజనీరింగ్ శాఖ ఒక సారి అయినా పరిశీలన చేశారా.. అన్న అనుమానాలు వస్తున్నాయి. పిల్లలకు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా నిర్మించాల్సిన పార్కు సగం చెరువు లో నిర్మాణాలు చేయడం ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు. గత వారం లో కురిసిన వర్షాలకు చెరువు నిండడం తో పార్కు పనులు మళ్ళీ వాయిదా పడ్డాయి. పనులు చేయడానికి ఇబ్బందిగా వేళ నిర్మాణాలు పూర్తి అయితే పిల్లల పరిస్థితి ఏమిటి అన్న ఆలోచన కలగ మానదు. జిల్లా పరిషత్ ఉన్నత అధికారులు ఈ పార్కు ను పరిశీలించిన దాఖలాలు లేవు. చెరువు మధ్యలో అనుమతులు ఇవ్వడం పై సర్వత్రా విమర్శలు వస్తున్న ఏవిధమై చర్యలు తీసుకోక పోవడం ఆశ్చర్యానికి తావు ఇస్తుంది.



అధికార పార్టీ నేతల అండదండలు పుష్కలంగా ఉన్నాయి అని కూడా అంటారు, లేని పక్షంలో చెరువు పరంబోకు భూమిలో పార్కు నిర్మాణం చేయడం ఏమిటో మరి. రూరల్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో వచ్చిన నిధులు నీటి పాలు అవ్వడం ఖాయం అని స్థానికులు చెబుతున్నారు. మండల అధికారులు ఎందుకు ఈ విషయం లో వెనకడుగు వేస్తున్నారో .. నాయకుల అంటే భయమా..లేక కమీషన్ మీద ఆశలు చిగురించాయో తెలియని పరిస్థితి. వేచి చూడాలి ఇప్పటికైనా అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకుంటారో లేక ప్రభుత్వ నిధులు కాంట్రాక్టరు ల పాలిట కొంగు బంగారం చేస్తారో చూడాలి...?

# కాశిబుగ్గ తొక్కిసలాట ఘటన హృదయ విదారకం

**- మృతులకు నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో కొవొత్తుల నివాళి**



మదనపల్లె,మేజర్ న్యూస్ : శ్రీకాకుళం జిల్లా,పలాస నియోజకవర్గం కాశీబుగ్గ లోని ఆలయంలో తొక్కిసలాట కారణంగా భక్తులు మృతి చెందడం దురదృష్ట కరమని వైయస్సార్సీపి నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆదివారం రాత్రి మృతులకు మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ ఆలయంలో రద్దీ ఎక్కువ ఉన్న సమయంలో భక్తులను అదుపు చేయడంలో అధికారం యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు.ఈ ఘటన కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మెంబర్ షమీమ్ అస్లాం,సీనియర్ నాయకులు లియాఖాత్ అలీ,మయూరి రఘునాథ్ రెడ్డి,వీఎస్ రెడ్డి,ఈశ్వర్ నాయక్,సదాశివరెడ్డి,మాధవ రెడ్డి,సుగుణ ఆంజనేయులు,శారదా రెడ్డి, ఇర్ఫాన్, వినుతా బాయ్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి, కొత్తపల్లి మహేష్, నవాజ్ అలీ,చిప్పిలి జగన్నాథ్ రెడ్డి,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప స్వామి అంబలం పూజ

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయతీ కొత్తపల్లిలో అయ్యప్ప స్వామి అంబలం పూజ భక్తిశ్రద్ధలతో అయ్యప్ప భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి నారాయణరెడ్డి దంపతులు అయ్యప్ప స్వామి అంబలం ఏర్పాటుచేసి స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, పంచామృతాభిషేకం, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం మండలంలోని అయ్యప్ప మాల దీక్ష చేపట్టిన అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వామి కీర్తనలు ఆలాపనతో పాటు అయ్యప్ప భజనలు, కోలాటాలు చేపట్టారు. అనంతరం మండలంలోని సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అయ్యప్ప భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది.






## భక్తులకు మెరుగైన వసతులు

### -పచ్చ, తోరణంతో ముస్తాబైన ఆర్చీలు -ఆలయ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్



**సిద్ధవటం, మేజర్ న్యూస్:** కార్తీక మాసోత్సవాల సందర్భంగా భక్తులకు మెరుగైన వసతులు ఏర్పాటుపై తగు చర్యలు తీసుకున్నామని నిత్య పూజేశ్వర ఆలయ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ తెలిపారు మండలంలోని వంతాటిపల్లి గ్రామం లంక మల అభయారణ్యంలో వెలిసిన నిత్య పూజేశ్వర కోన కు కార్తీక సోమవారం దృష్టిలో పెట్టుకొని వచ్చే శివ భక్తులకు మెరుగైన వసతులు ఏర్పాటు కొరకై కృషి చేస్తున్నామని చైర్మన్ రాజేంద్రప్రసాద్ తెలిపారు , నిత్యపూజేశ్వర ఆలయ,ఆర్చీల వద్ద పచ్చ తోరణంతో ముస్తాబు చేశామని పంచలింగాల గుడి వద్ద త్రాగునీటి గుండాలలో బ్లీచింగ్ పిచికారి చేసి వన్యప్రాణులు సంరక్షణ కొరకై అపరిశుభ్రత ప్రాంతాలు తొలగింపు చేపట్టి వర్షానికి దెబ్బతిన రహదారిని తాత్కాలికంగా మరమ్మత్తులు చేయించామని భక్తులకు స్వామివారి దర్శనం కలిగే విధంగా తగు ఏర్పాటు తీసుకున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది చంద్ర పాల్గొన్నారు.

## బిర్యానీ సెంటర్ల జోరు ఆఫర్లతో ప్రజలకు బేజారు

### -పోటీలుగా మారిన బిర్యాని సెంటర్లు



**చిట్వేలి మేజర్ న్యూస్ :** ఇది ఎక్కడి బిరియాని సెంటర్లు రా బాబు ఒక బిర్యానీ కొనండి ఒక కుష్క గిఫ్ట్ పట్టండి అంటూ చిక్కువెల్లి పట్టణంలో నూతనంగా ఒక బిర్యాని సెంటర్ ఏర్పాటు చేశారు. ఆదివారం, ఉన్న కొద్దిపాటి హొటల్ లకు పోటీ తత్వం ఏర్పడింది. వారి పోటీలతో ప్రజలు విసిగిపోతున్నారు. 120 రూపాయలకే చికెన్ బిర్యాని, ఒక కుష్క ఫ్రీ, అంటూ భారీ బ్యానర్ తగిలించి విక్రయాలకు సిద్ధపడ్డారు. లొట్టలేసుకుంటూ బిర్యానీ అంటే మన వాళ్ళు ఊరికినే ఉంటారా పరుగులు పెడుతారు. కానీ కొంతమంది బిర్యానీ ప్రియులు మాత్రం ప్రజలను ఆకట్టుకునేందుకు ఇలాంటి ఆకర్షణకు గురి చేసే ఆఫర్లు పెట్టి మూడవరోజు మూసేస్తూ ఉండే కాకలాలు ఎన్నో చూస్తున్నామని ప్రజలు ఒకపక్క అంటున్నారు. నాణ్యతకు మారుపేరు ప్రజలకు రుచి సూచి శుభ్రత ఉన్న హొటల్ ను ఎంచుకొని ఆరగించే ప్రజలు ఇప్పటికీ చిట్వేలి మండలంలో ఉండడం విశేషం. ఇలాంటి ఆఫర్లు ఎన్ని రోజులు సాగుతాయో వేచి చూడాలని చిట్వేలి మండల ప్రజలు అంటున్నారు.




# రాష్ట్రంలో ప్రజలకే కాదు భక్తులకు భద్రత కరువు

### -వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు




**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణం ఆర్&బి అతిథి గృహం యందు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిన్న జరిగిన శ్రీకాకుళం జిల్లా కాశి బుగ్గల్లో జరిగిన దుర్ఘటనకు నిరసిస్తూ ఆదివారం రాజంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొవ్వొత్తులు ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకే కాదు భక్తులకు భద్రత కరువైంది చంద్రబాబు పరిపాలన అంటే అన్ని వర్గాలు భయంతో పతకాల్సి పరిస్థితి ఏర్పడింది ప్రజలు స్వేచ్ఛగా బ్రతికే పరిస్థితి లేకుండా పోయింది. ప్రజల ప్రాణాలను బలి తీసుకోవడమే చంద్రబాబు పరిపాలన కనిపిస్తుంది. చంద్రబాబు అధికారం చేపట్టినట్టు నుంచి ఆయన చేత గానితనం వల్ల నిర్లక్ష్యం వల్ల పొలిటికల్ గవర్నెన్స్ పేరు చెప్పి కక్ష రాజకీయాలు పేరు చెప్పి హింసించడం వల్ల రాష్ట్రంలో ఎంతోమంది చనిపోయారో చూస్తే ఆశ్చర్యం కలుగుతుందని వారు అన్నారు. ఓవైపు పాలన గాలికి వదిలేసి లా అండ్ ఆర్డర్ పర్యవేక్షణ చేయకుండా వదిలేయడం వల్ల ప్రజల భద్రత మరి ముఖ్యంగా దేవాలయాలకు వెళ్లే భక్తులు భద్రత ప్రశ్నార్థకంగా మారిపోయింది. అత్యంత పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డులో కల్తీ నెయ్యి అంటూ చేసిన విష ప్రసారం మొదలుకొని సింహాచలం అప్పన్న సన్నిధిలో గోడకూలి భక్తులు మృతి చెందడం మొదలు నిన్న శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట వరకు చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం వైఫల్యాల కారణం అని వాళ్ళ అన్నారు ఇప్పటికైనా కలగని మేలుకొని దేవాలయ ఎందు భక్తులకు భద్రత కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాపినేని విశ్వనాథరెడ్డి, డీలర్ సుబ్బరామిరెడ్డి,నవీన్, వడ్డే రమణ, ఖజముదీన్, సుబ్బరాజు, దయానంద్, మిరియాల సురేఖ,అమర,దాసరి పెంచలయ్య,దండు గోపి, రఘురామిరెడ్డి,జీవన్, జుబేర్, ఖాజా,మాధవ్,శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అక్రమ మట్టి రవాణా

### -ఎన్ని కథనాలు ప్రచురితమైన మమ్మల్ని ఎవరు ఏం చేస్తారు అన్న ధోరణిలో అక్రమ మట్టి మాఫియా

**సుండుపల్లె మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా టి సుండుపల్లి మండలంలో ఆదివారం రోజున అక్రమ మట్టి రవాణాపై అనేక కథనాలు ప్రచురితమైన మట్టి మాఫియా ఆగడాలు మాత్రం శృతిమించుతున్నాయి. మమ్మల్ని ఎవరూ ఏం చేయలేరు అన్న మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకీ శ్రుతిమించుతూ ఉన్నాయి. గుట్టలను మింగేస్తూ రెవెన్యూ మైనింగ్ అధికారులను మేము మేనేజ్ చేసుకున్నాం అన్న ధీమాతో పట్టబగలు మండల కేంద్రానికి కూతవేటు దూరంలోని కంచిపాటి వాండ్ల పల్లెలో అక్రమ మట్టి రవాణా కట్టలు తెంచుకుంది.

మండల కేంద్రానికి కూతబెట్టి దూరంలో ఇంత జరుగుతుంటే రెవెన్యూ అధికారులు మొద్దు నిద్ర ప్రదర్శిస్తూ ఉండడం అవినీతికి లంచాల పర్వానికి పరాకాష్టగా నిలుస్తోంది అని స్పష్టంగా తెలుస్తోంది. ఉదయం నుంచి మట్టి అక్రమ రవాణా జరుగుతుంటే మండలంలోని ప్రజలందరికీ తెలిసిన రెవెన్యూ అధికారులకు తెలియకపోవడం శోచనయంగా కనిపిస్తోంది. సదరు విషయంపై అధికారులనుండి చర్యలు మాత్రం శూన్యంగానే కనిపిస్తూ ఉన్నాయి. రెవెన్యూ అధికారులపై ఎన్ని కథనాలు ప్రచురితమైన వారిలోని నిర్లక్ష్య అలసత్వ ధోరణి మాత్రం వీడడం లేదని మైనింగ్ అధికారులు కూడా నిద్రమత్తును ప్రదర్శిస్తూ అక్రమ మట్టి వానాదారులతో కుమ్మక్కైనట్లు స్పష్టంగా కనిపిస్తోందని పలువురు బహిరంగంగానే విమర్శిస్తూ ఉన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు చేపిస్తున్న సర్పంచ్ కస్తూరి రామకృష్ణయ్య



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం గంగరాజుపాడు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లన్నీ దెబ్బతిండడంతో రాకపోకలకు పూర్తిగా ఇబ్బంది పడడంతో గంగురాజుపాడు సర్పంచ్ కస్తూరి రామకృష్ణయ్య తన సొంత డబ్బులతో జెసిబి తెప్పించి రోడ్లు క్లీన్ చేసి దాని మీద మళ్లీ మట్టి తోలించడం జరిగినదని తెలిపారు. అంతేకాకుండా గంగరాజుపోడు నుంచి పోయే వ్యక్తులు చుట్టుపక్కల ప్రజలు అందరూ ఇబ్బంది పడకుండా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం స్పందించి ఇక్కడ బ్రిడ్జ్ ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలిపారు ఏది ఏమైనప్పటికీ ప్రతి సంవత్సరం వర్షాలు పడినప్పుడల్లా ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తక్షణ%శీ% ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కస్తూరి రామకృష్ణయ్య కోరారు.

# రచ్చబండ,కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

### - వైకాపా మదనపల్లి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ వెల్లడి



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మెడికల్ కళాశాలలు ప్రయివేటుపరం చేస్తే భవిష్యత్తు తరాల విద్యార్థులు వైద్య విద్య అభ్యసించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందని,కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన పిపిపి విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పిలుపునిచ్చారు.కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం మదనపల్లె నియోజకవర్గం,రామసముద్రం మండలం కురజల,ఎలవా నెల్లూరు,పెద్దకురవపల్లిలో ఆదివారం నిర్వహించారు.పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు,కార్యకర్తలు హజరై కోటి సంతకాల ఉద్యమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తీసుకువచ్చారని వివరించారు.వాటిని ప్రైవేటుపరం చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు,కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు.పిపిపి విధానంలో కాకుండా ప్రభుత్వమే మెడికల్ కళాశాలలు చేపట్టే విధంగా నేడు మన అందరూ రక్షించుకుంటేనే భవిష్యత్తులో పేదల పిల్లలు డాక్టర్ల అవుతారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.రాష్ట్రంలో విద్య,వైద్యాన్ని భ్రష్టుపట్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని,ఇప్పటికే ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్‌లో పెట్టిన కారణంగా సేవలు చాలామందికి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ముడుపుల కోసమే మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు.17 మెడికల్ కళాశాలలు రాష్ట్రానికి తేవడమన్నది ఒక చరిత్ర అని,అది జగన్మోహన్ రెడ్డి సృష్టించాడన్నారు.అవి పూర్తయితే ఎక్కడ జగన్మోహన్ రెడ్డికి పేరుప్రతిష్టలు వస్తాయో అన్న కుతంత్రంతోనే మెడికల్ కళాశాలలను పీపీపీ అంటూ ప్రైవేటు పరం చేసేస్తున్నారన్నారు.సంపద సృష్టి అంటే వేలల్లో ఖర్చుపెట్టి చదివే విద్యార్థులు లక్షల్లో ఖర్చుపెట్టి చదివేలా చెయ్యడమేనా అని ప్రశ్నించారు.పేదలకు ఉచితంగా వైద్యం అందించే మెడికల్ కాలేజీలు,ప్రభుత్వ వైద్యశాలల కోసం వైసిపి చేస్తున్న పోరాటంలో ప్రతిఒక్కరూ మద్దతునివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి,సి.హెచ్ రామచంద్రారెడ్డి,మయూరి రఘునాథ్ రెడ్డి,జయరామిరెడ్డి,గెవెన్న,ఈశ్వర్ రెడ్డి,కృష్ణప్ప, సిరాజ్,మస్తాన్, సర్దార్,రెడ్డి వీరయ్య గౌడ్,వేణుగోపాల్ రెడ్డి,రమణ, శ్రీనివాసులు రెడ్డి,బుడ్డారెడ్డి,బాలాజీ,రెడెప్ప నాయుడు,సర్పంచ్ ఆనంద,ఉదయ్ కుమార్ రెడ్డి,రెడ్డెయ్య నాయుడు,తిమ్మయ్యతోపాటు పెద్దసంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
3 నవంబర్ 2025

# పెన్షన్ల పంపిణీ సరే ! మరి నిరుద్యోగ భృతి,ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే పెన్షన్ మాటేమిటి?



## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** వృద్ధాప్య ,వితంతు తదితర సామాజిక పింఛన్ల పంపిణీ సరే, మరి సూపర్ సిక్స్ హామీల్లో పేర్కొన్న నిరుద్యోగ భృతి, ఆడబిడ్డనిది, 50 ఏళ్లకే పెన్షన్ మాటేమిటి అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్యమంత్రిని సూటిగా ప్రశ్నించారు. ఆదివారం రాయచోటిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కూటమి పార్టీలు తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి కింద ప్రతి నిరుద్యోగి నెలకు 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పింది .రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. అధికారంలోకి వచ్చి 16 నెలలైనా మూడు పైసలు కూడా నిరుద్యోగ భృతి కింద ఇవ్వలేదని తులసి రెడ్డి ధ్వజమెత్తారు .నిరుద్యోగ యువతను నమ్మించి మోసగించిందని వాపోయారు. వచ్చే డిసెంబర్ 1వ తేదీ నుంచి అయినా బకాయిలతో సహా నిరుద్యోగ భృతిని అమలు చేయాలని తులసి రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆడబిడ్డ నిధి కింద 19 ూ 59 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. రాష్ట్రంలో ఈ వయసులో ఉన్న ఆడబిడ్డలు దాదాపు కోటి 80 లక్షల మంది ఉన్నారు .అధికారంలోకి వచ్చి 16 నెలలు అయినప్పటికీ ఇప్పటివరకు 15 పైసలు కూడా ఆర్థిక సహాయం చేయలేదు. ఆడబిడ్డలను నమ్మి ంచి మోసగించిన ప్రభుత్వము ఒక ప్రభుత్వమే నా అని తులసి రెడ్డి విరుచుకుపడ్డారు. వచ్చే డిసెంబర్ 1వ తేదీ నుంచి అయినా బకాయిలతో సహా ఆడబిడ్డనిది హామీని అమలు చేయాలని తులసిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వస్తే బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని కూటమి పార్టీలు సూపర్ సిక్స్ హామీలలో పేర్కొన్నాయి .అధికారంలోకి వచ్చి 16 నెలలైనా ఇప్పటికీ ఈ హామీ అమలు కాలేదు .ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,ముస్లిం మైనారిటీలను నమ్మించి మోసగిoచిన పార్టీలుగా కూటమి పార్టీలు తయారయ్యాయి. వచ్చే డిసెంబర్ ఒకటి నుంచి అయినా బకాయిలతో సహా ఈ హామీని అమలు చేయాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. కూటమి పాలనలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తమైందని తులసి రెడ్డి అన్నారు .ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల కింద దాదాపు 6500 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. దీనివలన అటు కళాశాల యాజమాన్యాలు,ఇటువిద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా 6500 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో ఏపీ సి సి ప్రధాన కార్యదర్శి షేక్ అల్లాబకష్ ,రఫీ ,చెన్న కృష్ణ ,ఖాదర్ ,పూలరమణ, అజ్మతుల్లా, ఫరూక్ ,కె రెడ్డియ్య రాజు, కే జనార్దన్ ,ప్రసాద్ , నాగమణి రెడ్డి, హఫీజులా, ఇర్ఫాన్, అమర్నాథ్ రెడ్డి , ఉత్తన్న,ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నువ్వుల అలంకారంలో శ్రీ భవాని శంకర స్వామి

## కార్తీక మాసం స్వామివారికిపల్లకి సేవ



**చిట్వేలి మేజర్ న్యూస్ :** చిట్వేలి మండల పరిధిలోని నక్కలపల్లి, గ్రామపంచా యతీలో గ్రామంలో వెలసిన శ్రీ భవానీ శంకర స్వామి, దేవస్థానంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని నెలరోజుల పాటు స్వామి వారి కైకర్యాలు కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అరవింద శర్మ, ప్రత్యేక అలంకారాలు నిర్వహిస్తూ ఉత్సవమూర్తుల అలంకారము అనంతరం ప్రతిరోజు స్వామి వారి ఆలయం చుట్టూ పల్లకి సేవ ఆలయ విశిష్టతను తెలియజేస్తుంది. గ్రామ ప్రజలు గ్రామపెద్దలుఆలయ ఆలనా పాలనా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ప్రదోషకాల పూజలు ఆలయంలో విశేషం. ప్రతిరోజు తెల్లవారుజామున నుండి కైంకర్యాలు మొదలుకొని రాత్రి వరకు కొనసాగుతాయి. ప్రదోషకాల రుద్రాభిషేకం సమయంలో శివనామస్మరణతో ఆలయం మారుమ్రోగుతుంది. హిందువులకు అత్యంత ముఖ్యమైన కార్తీక మాసాన్ని ప్రజలు ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తూ శివనామస్మరణతోపాటు హరినామస్మరణ కూడా పట్టిస్తూ కార్తీక మాసాన్ని జరుపుకుంటారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాల వినియోగాన్ని ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేశారు.

# మెరుగైన సమాజం కోసం మనం కృషి ఎనలేనిది

- రాయచోటి పూర్వ విద్యార్థుల సేవా సంకల్పం అందరికీ ఆదర్శనీయం
- డీఈఓ సుబ్రహ్మణ్యం వెల్లడి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** విద్య , వైద్యం, జీవనోపాధితోపాటు పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపడుతూ మెరుగైన సమాజం కోసం మనం సంస్థ చేస్తున్న కృషి ఎనలేనిదని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం ఉదయం డైట్ నందు మనం సంస్థ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ సభ్యులు తమ పాఠశాల నుండి నేర్చుకున్న విలువలను సామాజిక సేవా రూపంలో తిరిగి సమాజానికి అందించాలనే నిబద్ధతతో పనిచేయడం గొప్ప విషయం అన్నారు. సామాజిక సేవకు అంకితమైన పూర్వ విద్యార్థుల వినూత్న ఆరంభం పలువురికి ఆదర్శప్రాయం అన్నారు. మనం సభ్యుడు దాసరి ఫణిధర్ చొరవతో అమెరికాకు చెందిన సేవా ఇంటర్నేషనల్ వారు 10 ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ లను మనం సేవా సంస్థకుఅందజేయడం శుభ పరిణామం అన్నారు. అనారోగ్యానికి గురైన నిరుపేదలకు అత్యవసర సమయాల్లో ఇవి ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. రాయచోటిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పునరుద్ధరణకు మనం తరపున యోగాంజనేయ రెడ్డి చేసిన కృషి మరువరానిదన్నారు. కరోనా సమయంలో మనం సభ్యులు చేసిన సేవ ప్రజలహృదయాలలోఎల్లప్పుడూఉంటుం దన్నారు. అనంతరం మనం సంస్థ తరపున 4 ఎగ్జిక్యూటివ్ కుర్చీలను డైట్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలోమనం సంస్థ వ్యవస్థాపకులు యోగాంజనేయరెడ్డి, డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, మనం ప్రెసిడెంట్ దేవేంద్ర రెడ్డి, సభ్యులు వెంకటరామిరెడ్డి, జోషి, శ్రీనివాసులు, ఆంజనేయులు, గంగిరెడ్డి, కాశీ విశ్వనాథ రెడ్డి, వాణి,పద్మావతి,తమిళనాడుకు చెందిన శ్రీ ఆండాళ్ సేవా సమితి కి చెందిన సతీష్, మార్గబంధులతో పాటు 32 మంది మనం సభ్యులు పాల్గొన్నారు.



# నల్ల గంగమ్మ ఆలయానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు

## భక్తులతో కిటకిటలాడిన అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో కొలువై ఉన్న దేవర రాయి నల్ల గంగమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు వేలాదిగా భక్తులు తరలి వచ్చారు ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి ఉదయం ఆలయ అర్చకులు అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు అభిషేకాలు చేశారు అనంతరం భక్తులు క్యూ లైన్ లలో వెళ్లి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ ఈవో కొండారెడ్డి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

# పూజలందుకున్న అమ్మవారు

**సిద్ధవటం,మేజర్‌న్యూస్ :** గ్రామ శివారులోని మూలపల్లి క్రాస్ సమీపాన వెలసిన శ్రీ ఇరుగులమ్మ అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకాలుఘనంగాజరిగాయిఈసందర్భంగాఆలయ అర్చకులు టి రమణయ్య మాట్లాడుతూ అమ్మవారికి కుంకుమార్చన అభిషేకాలు సిద్ధవటం, ఆకుల వీధి గ్రామానికి చెందిన సిరిగిరి సుధాకర్ కుటుంబీకులు భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటుచేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్** : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు తిరుపతి అమెరికన్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో భరత్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పి.ఎస్.హరినాథ్ రెడ్డి మరియు రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్ మాట్లాడుతూ 20 సంవత్సరాల పై బడిన వారందరికీ కంటి సమస్యలు వస్తున్నా యని అందరూ కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నది కావున లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుపతి అమెరికన్ ఐ హాస్పిటల్ వారి పర్యవేక్షణలో 70 మందికి పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఇందులో 20మందికి చికిత్స నిమిత్తము తిరుపతి అమెరికన్ ఐ హాస్పిటల్ కు తీసుకుని వెళ్ళడం జరిగిందని తెలిపారు. అనంతరం లయన్ డాక్టర్ భరత్ మాట్లాడుతూ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఇందులో భాగంగా నేను కూడా పేద ప్రజలకు నా వంతు నేను సహాయసహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్,కోశాధికారి లయన్ మనోహర్ రాజు,లయన్ వి.నారాయణ రెడ్డి,లయన్ సుందర్ రాజా నాయుడు,లయన్ జి.రాధా కృష్ణ, అమెరికన్ ఐ హాస్పిటల్ హాస్పిటల్ సిబ్బంది మరియు భరత్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచి ప్రభుత్వానికి దైవం మద్దతు

■ ప్రతి గ్రామానికి తాగు,సాగు నీరు పుష్కలంగా ■ జల హారతి గంగమ్మ తల్లికి,అభివృద్ధి ప్రజలకి

■ వర్షాలు పడవన్నారు...అలుగులు పారిస్తున్నాం ■ నందలూరు కన్యకా పరమేశ్వరి చెరువుకు జల హారతి ఇచ్చిన చమర్తి





**నందలూరు మేజర్‌న్యూస్:** అనంతపుపూరమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు . నందలూరు మండలం. మంచి ప్రభుత్వానికి దైవం కూడా సహకరిస్తుందని, వర్షాలే పడవు అన్నారని, మంచి పాలనలో అలుగులు కూడా పారిస్తున్నామని,ప్రతి గ్రామానికి తాగు , సాగు నీరు పుష్కలంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.ఆదివారం మధ్యాహ్నం నందలూరు మండలం కన్యకా పరమేశ్వరి దేవి చెరువు అలుగు పారుతుండడంతో నందలూరు మండల తెలుగు తమ్ముళ్ల తో కలిసి ఆ చెరువుకు గంగా జలహారతి ఇచ్చారు. అనంతరం చెరువుగట్టున వెలసిన అనంతపురఅమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయించడం జరిగినది. ఆయన మాట్లాడుతూ నందలూరు చెరువు నిండటంతో రైతులకు ప్రజలకు త్రాగు నీటి కష్టాలు తీరి పంటలు సంవత్సరంలో మూడు కార్లు పండేలా నందలూరు మండలంలో కరువు అనేది లేకుండా పోతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా నందలూరు చెరువు నిండడంతో ప్రజల ఆనవాయితీ ప్రకారం అక్కడ పొంగళ్ళు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు , నందలూరు మండల టిడిపి అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎద్దుల విజయసాగర్, నీటి సంఘం అధ్యక్షులు భూశెట్టి వెంకటసుబ్బయ్య, సర్పంచ్ రాము, పల్లె సుబ్రహ్మణ్యం, జ్యోతి శివ, గంధం గంగాధర్, నరిశెట్టి శివ, సుధీర్, ఆజం భాష, సుబ్బ నరసయ్య, రమేష్, ఎంపీ రావు, రాజా, శేఖర్,ఆనంద రాయల్, సుబ్బరాయుడు, పలువురు టిడిపిముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# లండన్‌లో సీఎం దంపతులకు ఘన స్వాగతం

విమానాశ్రయంలో స్వాగతంపలికిన ఎన్నారై లు వీర ప్రసాద్ యాదవ్ ,రాహుల్ నాయుడు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి లకు లండన్ విమానాశ్రయంలో పుష్పగుచ్చంతో స్వాగతం పలికిన కునాసి వీర ప్రసాద్ యాదవ్ రాళ్లపల్లి రాహుల్ నాయుడు.లండన్ పర్యటనలో భాగంగా ఆదివారం ముఖ్యమంత్రి దంపతులు లండన్ చేరుకున్నారు. జిల్లా తెదేపా కార్యదర్శి కునాసి సుబ్బరాజు యాదవ్ తనయుడు కునాసి వీర ప్రసాద్ యాదవ్ , టిడిపి నాయకులు రాళ్లపల్లి వేణుగోపాల్ నాయుడు తనయుడు రాళ్లపల్లి రాహుల్ నాయుడులు లండన్ లో ఉద్యోగరీత్యా స్థిరపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లండన్ పర్యటనకు వస్తున్నారని తెలుసుకొని విమానాశ్రయానికి వెళ్లి పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ఇరువురిని పలకరించి ఆప్యాయంగా దగ్గరకు తీసుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసు కున్నారు. ఏ కంపెనీలో పని పనిచేస్తున్నారని అడిగి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఎన్నారైల పాత్ర అమోఘం అన్నారు .ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందాలంటే మంచి మంచి కంపెనీలు రావా లన్నారు. తెలుగుదేశం పార్టీ కూటమి గెలుపులో విదేశాలలోని ఎన్నారైల పాత్ర ఎనలేనిది అన్నారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రితో పరిచయం చేసుకొని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రాతినిధ్య వహిస్తున్న రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి మండలము అని తెలిపినట్లు తెలిపారు. తమకుటుంబాలురాజకీయంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంనుంచివెన్నుదన్నుగా ఉన్నట్లు తెలిపారు.

# కన్నులపండుగలా శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి

– స్వామివారిని దర్శించుకున్న అప్పినపల్లి భాస్కరాచారి,పచ్చిపాల రామకృష్ణ ఆచారి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం,కదిరి రోడ్డు నందు వెలసిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి (417వ జయంతి)ని పురస్కరించుకొని ఆదివారం ఆలయం లో విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పచ్చపాల రామకృష్ణ ఆచారి,స్వర్ణకార సంఘం జాతీయ కార్యదర్శి, విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారికి ఆలయ ప్రధాన అర్చకులు బ్రాహ్మయ్య ఆచారి స్వాగతం పలికి,స్వామివారి దర్శనం కల్పించి,తీర్థ ప్రసాదాలు అందజేసి, పూల మాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు మాట్లాడుతూ ప్రఖ్యాతి గాంచిన కాల జ్ఞానాన్ని బోధించిన మహాయోగి,ఆత్మజ్ఞాన ప్రబోధ కులు,కాళికాంబ సప్తశతి,వీరకాళికాంబ శతకాల ద్వారాప్రపంచానికి తత్త్వబోధ చేసిన జగద్గురువు,శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారన్నారు.ఆయన 417వ జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించి కృపకు పాత్రులు కావడంసంతోషంగాఉంద న్నారు.ఆలయ అర్చకులు బ్రాహ్మయ్య ఆచారి మాట్లాడుతూ శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల పంచామృతాభి షేకం, విశేష పూజా కైంకర్యములు నిర్వహించడం జరి గిందని తెలిపారు.అలాగేపెద్దసంఖ్యలోవిశ్వ బ్రా హ్మణ ,నవయుగస్వర్ణకారసంఘంసభ్యులు ఆల యానికి చేరుకొని పూజ కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి కృపకు పాత్రులయ్యారు.



# న్యాక్ ఎంప్లాయిస్ యూనియన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే



**రాజంపేట మేజర్‌న్యూస్:** న్యాక్ ఎంప్లాయిస్ యూనియన లో వైఎస్ఆర్ సిపిఅన్నమయ్యజిల్లా అధ్యక్షులు మరియు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆదివారం రాజమండ్రికి విచ్చేసిన సందర్భంగా వారిని న్యాక్ ఎంప్లాయిస్‌వెల్ఫేర్‌యూనియన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంఅందజేయడం జరిగినది, ఎంప్లాయిస్ యొక్క సమస్యలను కూడా అమర్నాథ్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగినది, గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న జీతాలను, న్యాక్ సంస్థ యొక్కసొసైటీ రిజిస్ట్రేషన్,15% శాలరీ పెంపుదల,ఇవన్నీ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి చెప్పిఇప్పించిన ఘనత తమకే దక్కుతుందని కొనియాడారు, వారి యొక్క సమస్యల పట్ల అమర్నాథ్ రెడ్డి వారి అన్ని సమస్యలు సానుకూలంగా విని భవిష్యత్తులో పరిష్కరిస్తాం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.శంకరయ్య,రవికుమార్ ధారా రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**ఓబులవారిపల్లి,మేజర్‌న్యూస్ :** అంతరించిపోతున్న గోవుల సంతతి కోసం ఉచిత గర్భకోస వ్యాధుల శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ పి జగన్నాథ రెడ్డి తెలిపారు. ఆయన పెద్ద ఓరంపాడు లో పశువుల జాతిఅభివృద్ధి గురించి మాట్లాడుతూ అంతరించిపోతున్న మేలు జాతి ఆవులను రక్షించుకోవడానికి తదితర ప్రాంతాల్లో ఆవులు నుండి వీర్యాన్ని సేకరించి రైతులకు అందజేస్తున్నామనిఅందువలన మేలు జాతి దూడలు పుడుతున్నాయని ఒకప్పుడు ఎక్కువగా ఒంగోలు జాతి ఆవులు మన ప్రాంతంలో ఉండేవని రాను రాను ఆ జాతిఅంతరించి పోతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పశుగణాభివృద్ధి ద్వారా రాష్ట్రీయ గోకుల మిషన్ లను ఏర్పాటు చేసి రైతులకు మేలు జాతి ఆవులు అభివృద్ధిచెందడానికిఅనేకప్రణాళికలుసిద్ధంచేస్తున్నారని రైతులు పశు వైద్య శాలలోడాక్టర్‌సలహాలుసూచనలుపాటించిపశువులసంతతిని పెంపొందించడానికిప్రతిఒక్కరుకూడాకృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, అశోకరాజు, వి రమణ, పశు వైద్య సిబ్బంది పలువురు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదానం

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఎన్జీవో కాలనీ వాస్తవ్యులు లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్,షేక్ అయేషా కుమారుడు షేక్ అద్నాన్ 2వ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం నాడు ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు.అనంతరం దాతలు రీజినల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్ ,షేక్ అయేషా దంపతులు మాట్లాడుతూ ఈ రోజు మా కుమారుడు అద్నాన్ 2వ పుట్టిన రోజు సందర్భంగా మా వంతుగా ప్రేమాలయం వృద్ధా శ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి.ఎస్. హరనాథ్ రెడ్డి,కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్,కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు,లయన్ వి.నారాయణ రెడ్డి,షేక్ పకిర్ సాబ్,ఫరూక్,ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.



# మిట్స్ యూనివర్శిటీలో స్వయం సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరీక్ష

– హాజరైన విద్యార్థులు,అధ్యాపకులు



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లెసమీపంలోని (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు విద్యార్థులుఅధ్యాపకులకు సాంకేతిక,విజ్ఞాన మేనేజ్ మెంట్ రంగాలలో ఆన్‌లైన్ ద్వారా నాణ్యమైన విద్యపై అవగాహన పెంపొందిం చుకోవడానికి నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్డ్ లెర్నింగ్ (ఎన్.పీ.టి.ఈ.ఎల్) మరియు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు వారు స్వయం అను పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరిక్షను యూనివర్సిటీలో నిర్వహించినట్లువైస్‌ఛాన్సలర్‌డాక్టర్‌సి.యువరాజ్ తెలిపారు.రెండు రోజుల పాటునిర్వహించినఈపరీక్షలు యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహిం చారని, ఈ ఆన్లైన్ పరీక్షకు 2,698 మంది నమోదు చేసుకోగా 2,610 మంది హాజరుకాగా,88 మంది గైర్హాజరయినట్లు ఆయన తెలిపారు.వివిధ సబ్జెక్టులలో ఆన్లైన్ పరీక్షలను ఎన్.పీ.టి.ఈ.ఎల్ వారు సంవత్సరానికి రెండు సార్లు నిర్వహిస్తారన్నారు.ఈపరీక్షలలోఉతీర్ణులయిన విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఆన్లైన్ సర్టిఫికెట్లను ఎన్.పీ.టి.ఈ.ఎల్ వారు అందజేస్తారని, ప్రతి ఏటా తమ విద్యార్థులు అధ్యాపకులు ఈ పరీక్షలు రాస్తారని ఆయన అన్నారు.

## ఇంటి స్థలం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణ

– కేసు నమోదు చేసిన పోలీసులు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మండలంలోని బడికాయలపల్లిలో నివాసముండే ఖాదర్ హుస్సేన్ కుమారుడు షఫీ అనే వ్యక్తి ,పీటీఎం మండలం రంగసముద్రం గ్రామం,నాగన్న కోటలో కాపురం ముండు బండి నారాయణరెడ్డి కుమారుడు బండి రమణారెడ్డి వద్ద ఆగష్ట్ 28,2018వ తేదీన సర్వేనెంబర్ 660-1పైకి 200 చదరపు గజాల జాగాను కొనుగోలు చేశాడు.అయితే బి.కొత్తకోట పట్టణం,రంగసముద్రం రోడ్డులో కాపుర ముండే,మా రెడ్డి చిన్నపరెడ్డి కుమారుడు గంగిరెడ్డి మరియు కొంతమంది కలిసి అక్టోబర్ 15,2025వ తేదీన షఫీ సదరు జాగాలో ఇంటి నిర్మాణం కొరకు పునాది పనులు చేస్తుండగా పైవారందరూ ఇంటి పనులు చేయకుండా అడ్డుకున్నారు.ఈ విషయంగా పెద్ద మనుషులు రాజీ చేసి అక్టోబర్ 30,2020 తేదీలోగా షఫీ అను అతనికి 17 లక్షల 50 వేల రూపాయలు గంగిరెడ్డి ఇచ్చేటట్లు సదరు స్థలాన్ని షఫీ,గంగిరెడ్డికి రిజిస్ట్రేషన్ చేసే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు.గడువు ముగిసినా గంగిరెడ్డి సదరు డబ్బులు ఇవ్వనందున ఇంటి నిర్మాణ పనులకు షఫీ వెళ్ళగా గంగిరెడ్డి, ఇతని భార్య జ్యోతి,మోహన్ రెడ్డి మరియు సయ్యద్ బాషా అడ్డుకున్నారు.ఈ విషయంగా ఒకరిని ఒకరు పిడిగుద్దులు గుద్దు కున్నారు ఈ విషయం పై బి.కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్తపల్లెలో ముడి వెంకటరమణ నాయుడి సంస్మరణ సభ

– హాజరైన ముడి కుటుంబ బంధువులు,ప్రముఖులు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** వయోభారంతో మదనపల్లె మండలం, కొత్తపల్లెకు చెందిన ముడి వెంకట్రమణ నాయుని వారు ఇటీవల మృతి చెందారు.ఆదివారం ఆయన సంస్మరణ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ముడి నాగార్జున నాయుడు మాట్లాడుతూ మంచికి మారు పేరుగా నిలిచిన మానాన్న వెంకట్రమణ నాయుడు మానుండి భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన జ్ఞాపకాలు మాతో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.ముడి కుటుంబ కీర్తి,ప్రతిష్టలను మానాన్న పెంచారని,ఆయన అడుగుజాడల్లో తామంతా పయనిస్తామని స్పష్టం చేశారు.ఈ సంస్మరణ సభకు హాజరైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ముడి కృష్ణమూర్తి నాయుడు,నాగార్జున నాయుడు అనురాధ,హరికృష్ణ,మహేష్ బాబు,సందీప్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,ఎంపీటీసీ దేవేంద్ర,శంకర్ నాయక్ మరియు కొత్తపల్లి ప్రజలు పాల్గొన్నారు.



# దుమ్ము ,ధూళితో వేగలేక ఉన్నాం

తిరుపతి హైవే రోడ్డుపై మాధవరం పోడు గ్రామస్తులు ధర్నా

**రైల్వే కోడూరు,మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు మండల పరిధిలోని మాధవరం పోడు గ్రామస్తులు ఆదివారంరైల్వే కోడూరు: తిరుపతి హైవే రోడ్డుపై ధర్నా చేశారు. సందర్భంగా మాధవరం పోడు గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతిరోజు వందలాది వాహనాలు ఈ ప్రధాన రహదారిగుండా పోవడంతో దుమ్ము ధూళితో గ్రామస్తులు అనేకమంది అనారోగ్యం పాలై ఊపిరితిత్తులు వ్యాధి గురై ఆసుపత్రుల పాలవుతున్నామన్నారు. గత రెండు నెలల నుండి ఉన్న రోడ్డు మరమ్మత్తుల చేయక మధ్యలో వదిలివేయడంతో తెల్ల దుమ్ము విపరీతంగా ఇళ్ల లోనికి వచ్చి ఇంటిలోని వస్తువులపై పేరుకుపోతుందన్నారు. అనేక పర్యాయములు రాజకీయ నాయకులకు, సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ దృష్టికి తీసుకు వెళ్లిన ఫలితం లేదన్నారు. అందువల్లనే మేము మాకుమ్మడిగా కలిసి ధర్నా చేయడం చేయడంజరిగిం దన్నారు. ఎంతో గొప్పలు చెప్పిన కూటమి నాయకులు, అధికారులు,తిరుపతి: కోడూరు రోడ్డు విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే తిరుపతి కోడూరు రైల్వే రోడ్డు మరమ్మత్తులు చేసి ప్రజలు



అనారోగ్యం పాలు కాకుండా కాపాడాలని వారు కోరారు. సంఘటన స్థలానికి రైల్వే కోడూరు పోలీసులు చేరుకొని గ్రామస్తులతో మాట్లాడి రహదారిపై ఉన్న వాహనాలు క్లియర్ చేశారు.

## అట్టహాసంగా బిఎస్ఆర్ యోగా,డ్యాన్స్ స్టూడియో ప్రారంభం

– హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలో బిఎస్ఆర్ డ్యాన్స్,యోగా స్టూడియోను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ అట్టహాసంగా ప్రారంభించారు.ముందుగా స్టూడియో వ్యవస్థాపకులు శరత్ కుమార్ రెడ్డి,భానుప్రకాష్ రెడ్డిలు ముఖ్యఅతిథి రెడ్డి సాహెబ్ కు పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ సమాజంలో యువతను సన్మార్గంలో నడిపించాడానికి యువకులు శరత్ కుమార్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాన్ని ప్రశంసించి,శుభాకాంక్షలు తెలియజేశారు.బీఎస్ఆర్ యోగా,స్టూడియో ద్వారా శరత్ కుమార్ రెడ్డి,భానుప్రకాష్ రెడ్డిలు వ్యాపార రంగంలో అద్వితీయమైన ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుల్షన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ జాయింట్ సెక్రెటరీ ముబారక్ ఖాన్,సోషల్ మీడియా మహమ్మద్ రఫీ,మదనపల్లి పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ పీర్, పాలేటి,రాజు,భాను ప్రకాష్ రెడ్డి,మహమ్మద్ అలీ,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




## గిరిజనుల కాలనీలో ఉచిత ప్రధమ వైద్యం : ఉచితంగా గిరిజనులకు మందుల పంపిణీ

**చిట్వేలి మేజర్ న్యూస్ :** ఇటు మధ్యనే తుఫాను ప్రభావంతో పల్లెల్లో జ్వరాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ప్రధమ చికిత్స ఉచితంగా అందించేందుకు చిట్వేలి, మండల పరిధిలోని తుమ్మచట్లపల్లి, యానాది కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్, కనుపర్తి చందు, నిర్వహించారు. ఆదివారం, ఆ కాలనీవాసులు నివసిస్తున్న 50 కుటుంబాలకు వైద్యం అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గిరిజనులవాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. యానాది కాలనీలో గుర్తించి ప్రధమ చికిత్స కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు



చేయడం జ్వరాలు జలుబులతో వృద్ధులు ఎంతో మంది పట్టణానికి పోలేక ఇబ్బందులు పడుతున్న వారికి వైద్యం అందించి మమ్మలను గుర్తించిన కాలనీలోఏర్పాటుచేసినడాక్టర్‌చందు, కు కృతజ్ఞతలు తెలియజేశారు. తాత, తండ్రి మహాదేవ, పెద్దనాన్న వాసు, నడుస్తూ పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ అందిస్తున్న సేవలను ప్రజలు హర్షిస్తున్నారు. చిట్వేలి పట్టణంలో శివాలయం ప్రక్కన ప్రధమ చికిత్స కేంద్రాలయం ఏర్పాటు చేసుకుని ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రధమ చికిత్స అందిస్తూ ముఖ్యంగా గిరిజన కాలనీలు, ఎస్సీ కాలనీలు, బీసీ కాలనీలలో, ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కనుపర్తి చందు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మచట్లపల్లి, యానాది కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## విశేష దినాలలో సేవా కార్యక్రమాలు చేయడం ఆదర్శనీయం

ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ గాడి ఇంతియాజ్ అహ్మద్

**చిట్వేలి మేజర్ న్యూస్ :** పట్టుదలకు మారుపేరు సేవా కార్యక్రమాలకు చిరునామా అనగానే చిట్వేలిలో ఉన్న స్వచ్ఛంద సేవకులలో ఒకరైన గాడి ఇంతియాజ్ అహ్మద్ గుర్తుకొస్తారు, మనము ఏ పని చేసినా నలుగురికి ఉపయోగపడేలా ఉండాలన్నదే తన సిద్ధాంతం, తన ప్రతి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం, మొక్కలు నాటడం, పేద విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందించడం, అనాధాశ్రమాలకు డొనేషన్ ఇవ్వడం తదితర సేవ కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీగా చేసుకున్నారు , ఈ సందర్భంగా గాడి ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రత్యేక దినాలలో సమాజ హితం కోసం ఏదో ఒక సేవా కార్యక్రమం చేయడం శుభ పరిణామం అని ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజు వేడుకను పురస్కరించుకొని తాను చదువుకున్న చిట్వేలి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు కాసేపు విద్య యొక్క ప్రాముఖ్యత, క్రమశిక్షణ నైతిక విలువలు జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎలా ఏర్పరుచుకోవాలి అనే విషయాలను తెలియజేస్తూ పిల్లలకుమిఠాయిలు మంచి పెట్టి సరదాగా కాసేపు



గడిపారు. తదనంతరం విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు , వృక్షాల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ పుట్టినరోజులు, పెళ్లి రోజులు, వార్షికోత్సవాలు తదితర ప్రత్యేక దినాలు పురస్కరించుకుని భావితరాలకు ఉపయో గపడేలా నలుగురికి ఆదర్శం కలిగే విధంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని. ప్రతి ఒక్కరూ ఒకరిని చూసి ఒకరు అలవాటు చేసు కోవాలని, సుమారు 30 సంవత్సరాలు క్రితం తాము చదువుకున్న పాఠశాల ప్రాంగణంలో నాటిన మొక్కలు ఇప్పటికీ పెద్ద వృక్షాలు అయ్యి ఎంతోమందికి నీడనిస్తున్నాయని, వాటిని చూసినప్పుడల్లా మనసుకు ఎంతో సంతృప్తి కలుగుతుందని తెలిపారు.చేసే దానాలలో కొన్ని గుప్తంగా చేయాలని, అలాగే కొన్ని సేవా కార్యక్రమాలు నలుగురికి తెలియజేసేలా చేయాలని వాటి ద్వారా ఇతరులు ఆదర్శవంతమై ఒకరిన చూసి ఒకరు సమాజ హితం కోసం ముందుకు వస్తారని, నేటి బాలలే రేపటి పౌరులు నేటి మొక్కలే రేపటి మహావృక్షాలు అంటూ విద్యార్థులకు ఉపదేశాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా తనకు సహకరించిన ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు , ఉపాధ్యాయుడు ప్రసన్న, వాచ్మెన్ జయరామయ్య కు మరియు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పీలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి



**పీలేరు మేజర్‌న్యూస్ :** శాస్త్రీయంగా హేతు బద్ధంగా సకల సౌకర్యాలు కలిగి ఉన్న పీలేరు పట్టణానికి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మదనపల్లి జిల్లా సాధన కమిటీ కన్వీనర్ పిటిఎం శివ ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో గత నాలుగు రోజులుగా పీలేరుకు రెవెన్యూ డివిజన్ సాధన సమితి కన్వీనర్ సుధాకర్ బాబు ఆధ్వర్యంలో ప్రజా సంఘాలతో కలిసి కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని తన సంపూర్ణ మద్దతుని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి జిల్లా కల సాకారం కాబోతున్నటువంటి తరుణంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే కేంద్ర బిందువుగా ఉన్న పీలేరును ప్రజా అవసరాల కోసం రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా యర్రా వారి పాలెం, చిన్న గొట్టి గల్లు మండలాలు గతంలో పీలేరు నియోజక వర్గంలో కలిసి ఉన్నాయని వాటిని కలపడం వలన భౌగోళికంగా అనుసంధానం ఏర్పడతాయని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజల, రైతుల కనీస అవసరాలు మరిచిన వైసీపీ ప్రభుత్వానికి కళ్ళు తెరిపిస్తూ మదనపల్లి జిల్లా కోసం పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అనేక ఉద్యమాలకు ఊపిరిపోస్తూ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మదనపల్లి జిల్లాగా కూటమి ప్రభుత్వం ప్రకటిస్తూ పీలేరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడానికి చొరవ చూపి ప్రజా సంఘాలు చేస్తున్న పోరాటాలకు తన మద్దతు తెలియజేయాలని ఆ ఘనత శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నడిమి కంద్రిక సుధాకర్ బాబు, పాలకుంట శ్రీనివాసులు ముల్లంగి చంద్రయ్య, తుమ్మల ధరణి కుమార్, గుర్రం నారాయణ, రామాంజులు అమృత తేజ, బాను ప్రకాష్, టిఎల్ వెంకటేష్, బోదేషా వలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, నరేష్, ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు బిస్మిల్లా ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పురాతనమైన ఆలయాల అభివృద్ధి కూటమికే సాధ్యం



**– జ్యోతి దేవాలయ అభివృద్ధికి కృషి – అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్**

**సిద్ధవటం, మేజర్‌న్యూస్ :** పురాతనమైన ఆలయాల అభివృద్ధి కొరకై కృషి చేస్తానని సిద్ధవటం సిద్ధులు తపస్సు చేసిన మహా పుణ్యక్షేత్రం జ్యోతి సిద్దేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా అని అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ తెలిపారు మండలంలోని శ్రీశైల దక్షిణముఖ ద్వారంగాపేరుగాంచిన జ్యోతి సిద్దేశ్వర ఆలయాన్ని ఆదివారం అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ సందర్శించారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పురాతన ఆలయాల అభివృద్ధి కొరకై కూటమి ప్రభుత్వం దృష్టి సాదిస్తుందని శ్రీశైల దేవస్థానానికి దక్షిణ ముఖద్వారంగా పేరుగాంచినజ్యోతిసిద్దేశ్వర ఆలయం శిధిలావస్థకు చేరుకుందని కొంతమంది పాలకులు మాటలు తప్ప ఆలయ అభివృద్ధికి కృషి చేపట్టలేదని తెలిపారు మన రాష్ట్రంలోనే జ్యోతి లింగం, అమ్మవారి యొక్క శక్తిపీఠం రెండు కలిపి ఉన్న ఒకే ఒక్క ప్రాంతం భారతదేశంలో శ్రీశైలభ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానమని అనుసంధానంగా ఉన్న జ్యోతి దేవాలయాన్ని ఏడాదిలోపే అభివృద్ధి చేస్తామని కూటమి ప్రభుత్వం వచ్చాక పురాతన ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆలయ అభివృద్ధికి కావాల్సిన నిధులు సమకూరుస్తామని ఆలయ భూములు దాదాపు,60 ఎకరాలు పైబడి అన్యాక్రాంతం అయినట్లు గ్రామస్తులు తెలిపారని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి భూములు రీ సర్వే చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమం అన్నమయ్య జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సురేష్ టిడిపి మండల మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఒంటిమిట్ట మండల బిజెపి అధ్యక్షులు భానుచందర్, మామిడి వెంకట రమణారెడ్డి, రాజారెడ్డి, కాకర్ల భాస్కర్ రెడ్డి, పాల శ్రీనివాసులు గజ్జల రవిశంకర్ రెడ్డి , వెంకట సుబ్బారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రజల్లో నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రమాదాలకు కారణం : సిఐ వెంకటేశులు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ప్రజల్లో నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రజలు అనుసరించే నిర్లక్ష్యపు అలవాట్లే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని సీఐ వెంకటేశులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలు చాలా మంది తమ వాహనాలను అధిక వేగంతో నడపడం, సీట్ బెల్ట్ వేసుకోకుండా, హెల్మెట్ ధరించకుండా ప్రయాణించడం వల్ల ప్రాణ నష్టం జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు వంపులు (కర్వ్ క్రాసింగ్‌లు) వద్ద ఓవర్ కాన్ఫిడెన్స్‌తో ముందున్న వాహనాలను ఓవర్టేక్ చేయడానికి ప్రయత్నించడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ములకలచెరువు సీఐ వెంకటేశులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు తమ ప్రాణాలను సురక్షితంగా కాపాడుకోవడం కోసం ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి.



వేగం తగ్గించడం, సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ ధరించడం తప్పనిసరి. కర్వ్ క్రాసింగ్‌ల వద్ద లేదా బ్లైండ్ టర్నింగ్‌ల వద్ద ఇతర వాహనాలను ఓవర్టేక్ చేయకూడదు. అలాంటి నిర్లక్ష్యం కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పోలీస్ శాఖ ప్రజల రక్షణకే కట్టుబడి ఉంది, కానీ ప్రతి డ్రైవర్ కూడా తన బాధ్యతను గుర్తించాలి" అని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు మైనర్లకు వాహనాలు ఇవ్వడం వలన ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నివారించడానికి ప్రత్యేక చట్టాలు వచ్చాయని మైనర్ వాహనాలు నడిపి ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులు పై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ఆటోలో ఎక్కించి, ఆటోలు సౌండ్ బాక్సులు పెట్టి ఇష్టారాజ్యంగా నడుపుతున్నారని పాఠశాల విద్యార్థులను ఉదయం సాయంత్రం వేళల్లో పరిమితికి మించి తరలిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారని అలాంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తామని తెలిపారు .రోడ్డు నియమాలను కచ్చితంగా పాటించండి, హెల్మెట్‌సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించండి, మద్యం సేవించి వాహనం నడపవద్దు, వేగ పరిమితిని గౌరవించండి, ఓవర్‌టేకింగ్ సమయంలో జాగ్రత్త వహించండి. ఒక చిన్న జాగ్రత్త మీ ప్రాణాన్ని, మరొకరి ప్రాణాన్నీ కాపాడుతుందని అన్నారు.

# కాశీబుగ్గ భక్తుల మృతికి కొవ్వొత్తులతో చింతల నివాళి

**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటలో మృతిచెందిన భక్తుల మృతికి పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికొవ్వొత్తులతోనివాళులర్పించారు. ఆదివారం రాత్రి స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మృతి చెందిన భక్తులకు ప్రభుత్వం రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని,అలాగే గాయపడిన వారికి రూ.రెండు లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందించాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం ఏర్పడినప్పటి నుంచి ఆలయాల్లో తరచుగా తొక్కిసలాటలు,భక్తుల మరణాలు చోటుచేసుకుం టున్నాయని, పర్వ



దినాలలో భద్రతా చర్యల వైఫ ల్యాలతోనే ఇలాంటి దుర్ఘటనలుజరుగుతున్నట్లుఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు పులి శివారెడ్డి,నియోజకవర్గ బీసీ విభాగంఅధ్యక్షుడు నీళ్లభాస్కర్,జిల్లా టెలికాంసభ్యు డు శ్రీధర్ రాయల్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్,లీగల్ విభాగం అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి, నాయకులుసురేష్‌కుమార్‌రెడ్డి,మదనమోహన్ రెడ్డి, చలపతి,మహబూబ్ బాషా,చికెన్ మస్తాన్ ,సైఫుల్లా, సమీ, టైలర్‌బాషా, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి,శేఖర్ నాయుడు, రఘు, రవి,సుధాకర్, వెంకటస్వామి, అమిన్ పీర్,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జంగమ చైర్మన్



**కలికిరి మేజర్‌న్యూస్:** కార్తీక వనమహోత్సవ కార్యక్రమంలో జంగమ సంక్షేమ అభివృద్ధి చైర్మన్ వాసునూరి చంద్రశేఖర్ హాజరయ్యారని తెలిపారు. ఆదివారంగోదావరి జిల్లాల రాజమండ్రి జంగమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగినటువంటి కార్తీక వన సమారాధన కార్యక్రమం జంగములు అత్యధి కంగా పాల్గొని దిగ్విజయం చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక జంగమల స్థితిగతులు తెలుసుకోవడం జరిగిందని ఈసందర్భంగా తెలియజేశారు. జంగమలకురావలసినటువంటి వాటా వారికు న్నటువంటిసమస్యలనుసంబంధితశాఖఅధికారికి సంబంధిత మంత్రికి తెలియజేసి,ఎమ్మెల్యేనల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య మంత్రినారాచంద్రబాబునాయుడు దృష్టికి,మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకుపోయి జంగమల సమస్యలను పూర్తి చేసే విధంగా బాధ్యత తీసుకుంటారని ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడడం జరిగిందని తెలిపారు.

# ఆలయంలో అన్నసంతర్పణ.. నేడు అంబలం పూజ



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సుండుపల్లెలోని శివాలయలో కార్తీక మాసంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నసంతర్పణ కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం సుండుపల్లె కు చెందిన ప్రైవేట్ వైద్యులు హరిశంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు మాలధారణ భక్తులతో పాటు అన్న సంతర్పణ కార్యక్రమానికి వచ్చిన భక్తులందరికి అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా విరూ పాక్ష స్వామి, అయ్యప్ప స్వాము లకు ఆలయాలలోపూజలు చేసి నైవేద్యం సమర్పించారు. నేడు అంబలం పూజ:మండల కేంద్రమైన సుండుపల్లె లోని శివాలయ ఆవరణలో సోమవారం రాత్రికి అయ్యప్పస్వామిఅంబలంపూజఏర్పాటుచేస్తున్నట్లు అయ్యప్ప మాల ధారణ భక్తుడు, విశ్రాంత ఆర్మీ హరి స్వామి తెలిపారు. అంబలం పూజలో అయ్యప్ప, గోవింద, శివ మాలధారణ భక్తులు హాజరు కావలెనుని అయన కోరారు.

# విజయవంతంగా మెగా రక్తదాన శిబిరం

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సంఘ సేవకుడు సయ్యద్ అహ్మద్ ఆధ్వర్యంలో సుండుపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నందు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 30 మంది యువకులు స్వచ్ఛందంగారక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొరియోగ్రాఫర్ షేక్ రేష్మ మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేసినట్టు అని మరియు ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందని అలాగే రక్త కొరత లేని సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం అవ్వాలని ఆమె తెలిపారు, మరియు ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతకి ఆయన అభినందించడం జరిగింది. సుండుపల్లి మండలంలో అత్యధిక సార్లు రక్తదానం చేసినటువంటి రక్తదాతలకు హైదరాబాద్ నగర పోలీస్‌కమిషనర్‌సజ్జన్నార్‌ఐపిఎస్‌ఫోటోతో ఉన్న అభినందన పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలోఅధ్యాపకులురవీంద్రనాథ్‌రెడ్డి, జనసేన నాయకురాలు రెడ్డిరాణి, ఫిజికల్ డైరెక్టర్ నాగార్జున, అభిషేక్, మజహర్, నదీమ్, నవీన్, షోయబ్, అశోక్, జగదీష్, చరణ్, గణేష్, దినకర్, రాజశేఖర్, జలీల్, నరసింహ,యూసఫ్,సంతోష్,దీపబ్లడ్‌బ్యాంక్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జగన్ హయాంలోనే ఆలయాలకు మహర్దశ

## గంగమ్మతల్లి దయతో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** జగన్ హయాంలోనే ఆలయాలకు మహర్దశ కల్గిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి రూరల్ మండలం పెమ్మాడపల్లె గ్రామం గరుగుపల్లె-మొరవవడ్డెపల్లె లో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయ ప్రారంభపు పూజలలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికి వారి చేత ప్రత్యేక పూజలు నిర్వహింప చేసి, తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వంలో రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా తిరుమల శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 76 ఆలయాలు మంజూరు చేయించడం జరిగిందని, త్వరలోనే ఆ నిర్మాణ పనులన్నీ పూర్తవుతాయన్నారు. రాయచోటి లోని భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయ పశ్చిమ రాజగోపురం, మాడ వీధుల నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. రాయచోటి మండలంలోని బొట్లచెరువులో చౌడేశ్వరీ ఆలయ



నిర్మాణానికి రూ 90 లక్షల నిధుల మంజూరుకు కృషి చేశామన్నారు.యండపల్లె గ్రామంలోని భైరవ స్వామి ఆలయానికి రూ 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం, మరియు19.56 ఎకరాల భూములు అన్యాక్రాంతం కాకుండా దేవాదాయ శాఖలోకి స్వాధీనం చేసేందుకు కృషి చేశామన్నారు. సంబేపల్లె మండలంలోని శ్రీ దేవర రాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం, శ్రీ గుహేశ్వరి పసుపతినాధ ఆలయం, శ్రీ దేవపట్లమ్మ తల్లి ఆలయం, శెట్టిపల్లె గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, చిన్నమండెం మండలంలోని మండెం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం,మల్లూరమ్మ ఆలయ నిర్మాణాలకు, నియోజక వర్గంలోని పలు ఆలయాలకు పెద్ద ఎత్తున సిజిఎఫ్ నిధుల మంజూరుకు కృషి చేయడం జరిగిందన్నారు. ఆలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుచుండడం సంతోషంగా ఉందన్నారు. దేవుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.
శ్రీకాంత్ రెడ్డిని సత్కరించిన గరుగుపల్లె వాసులు : పెమ్మాడపల్లె గ్రామంలోని గరుగుపల్లె మొరవవడ్డెపల్లె



గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ద్వారారూ10 లక్షల నిధులను మంజూరు చేయించడంలో మీకృషి అభినందనీయమంటూ మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపి దుస్సాలువలుతో ఘనంగా సత్కరించారు. అలాగనే పెమ్మాడపల్లె గ్రామంలోని చిన్నవడ్డెపల్లె బిసి కాలనీలో కూడా గంగమ్మ ఆలయానికి రూ 10 లక్షల నిధులను గత ప్రభుత్వంలో శ్రీకాంత్ రెడ్డి మంజూరు చేయించారు. వైఎస్ఆర్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, రామాంజనేయులు, ఉపేంద్ర, రమణ,దేవేంద్ర, ప్రసాద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీశ్రీ గంగమ్మ తల్లి దేవస్థాన ఆలయ గోపురం శంకుస్థాపన

■ ప్యూరిఫైడ్ త్రాగునీటిని ప్రారంభించిన చమర్తి ■ 10 లక్షల రూపాయల నిధులతో గ్రావెల్ రోడ్డు ప్రారంభం



**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** ఆదివారం సీతారామపురం సర్పంచ్ థరూర్ కృష్ణ చైతన్య ఆహ్వానం మేరకు రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు సీతారామపురం గ్రామపంచాయతీ నందు అనేక అభివృద్ధి పనులు ప్రారంభంతోపాటు, ఆలయ గోపురం నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోకి విచ్చేసిన ఆయనకు



గ్రామసర్పంచ్‌థరూర్ చైతన్య మరియు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.చమర్తికి గజమాలతో సన్మానించారు.అనంతరం శ్రీశ్రీ గంగమ్మ తల్లి ఆలయ దేవస్థానం గోపురం శంకుస్థాపన చేసి సీతారామపురం నందు గ్రామస్తుల కోసం వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కోసం ప్యూరిఫైడ్ తాగునీటి డ్రింకింగ్ వాటర్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల కోసం పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న సీతారామపురం సర్పంచ్‌ను అభినందిస్తూ అలాగే గ్రామ అభివృద్ధికి పార్టీ పరంగా నేను అన్ని విధాల సహకరిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గన్న శుభ నరసయ్య నాయుడు రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షుడు మేడికొండ రవి నాయుడు, ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు, క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుపాటి వెంకటేశ్వర్లు నాయుడు, కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, పోలి చెరువు నీటి సంఘం అధ్యక్షులు నాగినేని నాగేశ్వర్ నాయుడు, టెక్సమో మల్లీ, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి రాంనగర్ నరసింహ, స్థానిక నాయకులు మలిరెడ్డి వెంకటేష్ ఎద్దులపల్లి కృష్ణ థరూర్ మనోహర్, రవి కోణంకి నరసింహులు మెడమల్లిపెంచలయ్య ఉప్పు నాగభూషణం కోనంకి చంద్రయ్య కోనంకి రాజా కొండేటి బాలాజీ థరూర్



నరసింహులు ఎద్దులపల్లి సుధాకర్ సర్పంచులు రవి, హరి మేక రమణ, పరుశురాం నాయుడు, దుగ్గినేని చంద్ర, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.




# మహిళల వరల్డ్ కప్‌లో దక్షిణాఫ్రికాపై భారత్ గెలవాలి

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయించిన చమర్తి



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** ఆదివారం సాయంత్రం ప్రారంభం కానున్న ఇండియా వర్సెస్ సౌత్ ఆఫ్రికా ఉమెన్స్ టీం వరల్డ్ కప్ ఫైనల్ ప్రారంభం కానున్నది. ఈ వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ విజయం సాధించాలని నందలూరు చెరువు ఒడ్డున వెలసిన అనంతపుర అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు రాజంపేటఅసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ విషయంలో అయినా దేశానికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని,ప్రతి పోటీలో భారత దేశం గెలవాలని,భారత దేశంలోఉన్నప్రతి ఒక్కరు దేశానికి మద్దతుగా ఉండాలని,కచ్చితంగా మహిళల క్రికెట్ జట్టుప్రపంచ కప్ గెలుచుకుంటుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలోటిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు.



# ప్రజాసమస్యల పరిష్కారానికి బాధ్యతగా పనిచేస్తున్నాం

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గం అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారానికై బాధ్యతగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.ఆదివారం ఆయన నివాసం వద్ద పలు సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను ఆయన స్వీకరించారు.ఆ అర్జీలను సంబంధిత అధికారులకు అందించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటోం దన్నారు. మదనపల్లినియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులుజరుగుతున్నాయన్నారు.మౌలిక సదుపాయాలు కల్పనకు తగినన్ని నిధులు మంజూరు చేస్తున్నామని స్పష్టం చేశారు.అదేవిధంగా నీటిగట్టు వారిపల్లికిచెందిన చీటీల వెంకటరమణ ఆత్మహత్య చేసుకోవడంతో బాధితులంతా ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి తాము ఎక్కువ మొత్తంలో చీటీలకు నగదును చెల్లించామన్నారు.వెంకటరమణది ఆత్మహత్య కాదని, వారికుటుంబసభ్యులపై అనుమానాలు ఉన్నాయని ఎమ్మెల్యేకి వివరించారు.వెంటనే ఎమ్మెల్యే పోలీస్ అధికారులు,వైద్యులకు ఫోన్ చేసి వెంకట రమణదిహత్యలేదా ఆత్మహత్య నిగ్గు తేల్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చల్లా నరసింహులు,సీతక యుగంధర్,మండిపల్లి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ పత్రాల జారీపై కేసు నమోదు

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి తహసీల్దారు కార్యాలయంలో టైపిస్టు ప్రశాంత్ నాయక్‌పై నకిలీ పత్రాల జారీ చేసినందుకు ఫోర్జరీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. తహసీల్దారు మహబూబ్ చాంద్‌శనివారంఇచ్చినఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదులో టైపిస్టు ప్రశాంత్ నాయక్ తహసీల్దారు దృష్టికి తేకుండా 27 మందికి నకిలీ ఇంటి నివేశన అనుభవ పత్రాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి అంబలం పూజ



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయతీ కొత్తపల్లిలో అయ్యప్ప స్వామి అంబలం పూజ భక్తిశ్రద్ధలతో అయ్యప్ప భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి నారాయణరెడ్డి దంపతులు అయ్యప్ప స్వామి అంబలం ఏర్పాటుచేసి స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, పంచామృతాభిషేకం, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం మండలంలోని అయ్యప్ప మాల దీక్ష చేపట్టిన అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వామి కీర్తనలు ఆలాపనతో పాటు అయ్యప్ప భజనలు, కోలాటాలు చేపట్టారు. అనంతరం మండలంలోని సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అయ్యప్ప భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది.

## మల్లయ్యకొండ శివలింగానికి ప్రత్యేక పూజలు

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండల సమూహంలో భాగంగా సాదుకొండపై సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా శివలింగానికి ప్రత్యేక పూజలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. సాధు కొండలో శివుని లింగం తో పాటు అక్కడ వెలసిన మహానంది విగ్రహానికి సాంప్రదాయబద్ధంగా స్వామికి ప్రత్యేక పూజలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించి శివ భక్తుల శివ నామ సంకీర్తనలు, భజన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.



## హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడి సతీమణి గొప్పమనసు

### – క్యాన్సర్ భాదితులకు కేశాలు దానం చేసిన అర్షియా

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం ముఖ్య కేంద్రం గా రక్తదానం,ఫుడ్ బ్యాంక్స్,సానిటరి ప్యాడ్ బ్యాంక్స్,బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలతో పాటు క్యాన్సర్ భాదితులకు మానసికంగానైనా తోడుగా నిలవాలనే గొప్ప ఆశయంతో హెల్పింగ్ మైండ్స్ హెయిర్ డోనేషన్ కార్యక్రమంలో భాగం గా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ సతీమణి అర్షియా కేశాలుదానంచేసి ఆదర్శంగా నిలిచారు. కేశాలు దానం చేసిన అర్షియాకు ప్రశంస పత్రంతోపాటు పూల మొక్క బహుకరించి హెల్పింగ్ మైండ్స్ బృందం అభినందిం చారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ కేశాల దానంలో ఇప్పటికి 74 మంది కేశాలు దానం చేశారని, కేశాలు దానం చేస్తున్న మహిళల ు,చిన్నారులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని,క్యాన్సర్ భాదితులకు తమ సంస్థ ఉచితంగా విగ్గులు కూడా అందిస్తున్నామని,తన




సేవా కార్యక్రమా లకు ఎల్లప్పుడు ప్రోత్సహం అందిస్తూనే నేడు తన ధర్మపత్నీ కేశాలు దానం చేయడంపట్లహర్షం వ్యక్తం చేశారు. కేశాలు దానం చేసిన అర్షియా మాట్లా డుతూ క్యాన్సర్ భాదితులకు కేశాలు దానం చేయడం తనకు చాలా గర్వంగా ఉందని,ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో ముందు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు సునీల్,నవీన్,చిన్నారి రాబియా అంజూమ్ తదితరులు పాల్గొన్నారు.

## కాశిబుగ్గ తొక్కిసలాట ఘటన హృదయ విదారకం

### – మృతులకు నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో కొవొత్తుల నివాళి



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : శ్రీకాకుళం జిల్లా,పలాస నియోజకవర్గం కాశీబుగ్గలోని ఆలయంలో తొక్కిసలాట కారణంగా భక్తులు మృతి చెందడం దురదృష్టకరమని వైయస్సార్సీపి నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం రాత్రి మృతులకు మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ ఆలయంలో రద్దీ ఎక్కువ ఉన్న సమయంలో భక్తులను అదుపు చేయడంలో అధికారం యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఈ ఘటన కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించాలని,గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మెంబర్ షమీమ్అస్లాం,సీనియర్‌నాయకులు లియాఖాత్ అలీ,మయూరి రఘునాథ్ రెడ్డి,వీఎస్‌రెడ్డి,ఈశ్వర్‌నాయక్,సదాశివరెడ్డి,మాధవరెడ్డి,సుగుణ ఆంజనేయులు,శారదారెడ్డి,ఇర్ఫాన్,వినుతాబాయ్,చిప్పిలిమల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి మహేష్,నవాజ్ అలీ,చిప్పిలి జగన్నాథ్ రెడ్డి,నాగార్జున పాల్గొన్నారు.



## రోడ్డుపై ఏర్పడ గుంతల వల్ల ప్రజలు పడుతున్న అవస్థలు నాయకులకు పట్టవా?



**రైల్వే కోడూరు,మేజర్ న్యూస్** : కడప జిల్లా నుండి అన్నమయ్య జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 716 పై ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుంతల మయమయి వాహనదారులు తీవ్ర కఠినతరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు మ్యాంగో మార్కెట్ యార్డ్ నుండి కుక్కలు దొడ్డి వరకు రోడ్డు చూస్తే ఇది రోడ్డ లేక గుంతలతో కూడిన బావుల అనే చందంగా దర్శనమిస్తున్నాయి. దుమ్ము అయితే మరింత దారుణంగా పట్టపగలు ఎదురెదురుగా వాహనాలు కూడా కనిపించని స్థితిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో నిత్యం కొన్ని వేల వాహనాలు ఈ జాతి రహదారి గుండా వెళ్తూ ఉంటాయి ఇలా వెళ్లే క్రమంలో రోడ్లను చూసి వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. కిలో మీటర్ కు ఒక కారు పంచర్ అవ్వడమో లేకపోతే మరే ఇతర కారణం చేత రోడ్డు పక్కన దర్శనమిస్తాయి. మరోపక్క ద్విచక్ర వాహన దారులు పరిస్థితి అయితే అగమ్యగోచరంగా మారింది. ఇలా ప్రాణాన్ని పిడికిలిలో పెట్టుకొని రాకపోకలు సాగిస్తున్నారు. నా కళ్ళ ఎదుటగానే అయ్యప్ప స్వామి స్నానమాచరించి వస్తున్న సమయంలో దుమ్ము మోహరించడంతో ఏమి కనపడక గుంతలో పడేయడం వల్ల కాళ్లు విరగడం జరిగింది. అయ్యప్ప స్వామి దయవల్ల ప్రాణాపాయ స్థితి నుండి బయటపడడం ఆ కుటుంబం చేసుకున్న అదృష్టం. ఇలా పలు సమస్యలమధ్యపేద,బడుగు, బలహీనవర్గ ప్రజలుఇబ్బందులుపాలు అవుతున్నారని ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు, కాంట్రాక్టర్, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి, దుమ్ము లేయకుండా వాటర్ ట్యాంకుల ద్వారా నీళ్లు పోయించి చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతూ లేనిపక్షంలో ప్రజా సమస్యలపై ప్రజా పోరాట యాత్ర చేపడుతానని తెలిపారు.



- కడప-రేణిగుంట జాతీయ రహదారి 716 ను పట్టించుకునే నాధుడే కరువయ్యాడా?
- యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి వాహనదారుల ఇబ్బందులు తొలగించండి
- లేనిపక్షంలో ప్రజా సమస్యలపై ప్రజా పోరాట యాత్ర కు సిద్ధం.
- రాయలసీమ వైసిపి బూత్ కన్వీనర్, డిఆర్‌యుసిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి